సాక్షి 29/12/15

# యూనివర్సిటీ హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక

రామచంద్రపురం : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం హ్యాండ్ బాల్ జట్టు సభ్యులను యూనివర్సిటీ క్రీడాధికారి ఎ.సత్యనారాయణ సోమవారం ప్రకటించారు. స్థానిక వీఎస్ఎం కళాశాలలో తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన 8 కళాశాలల జట్లు, హ్యాండ్‌బాల్ యూనివర్సిటీ జట్టు ఎంపిక పోటీలు రెండు రోజులపాటు జరిగాయి. సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కాకినాడ ఐడియల్ కళాశాల విజేతగా నిలవగా, వీఎస్ఎం కళాశాల జట్టు ద్వితీయస్థానంలో నిలిచింది. అనంతరం యూనివర్సిటీ జట్టు వివరాలను సత్యనారాయణ ప్రకటించారు. కాకినాడ ఐడియల్ కళాశాలకు చెందిన పి.ప్రసాద్, జీఎల్ శ్రీనివాసు, కె.రాజేష్, జీఎన్ మణికంఠ, ఆర్.రాజు, ఎం.శ్రీనివాసకుమార్‌లు, రామచంద్రపురం వీఎస్ఎం కళాశాలకు చెందిన ఆర్‌వీకుమార్, కేవీవీ దుర్గా ప్రసాద్, ఏఎన్ నగేష్, ఎస్‌గణేష్‌లు, రాజమండ్రి ఎస్‌కేవీటీ కళాశాలకు చెందిన జి.మహేష్, వై.సతీష్, కాకినాడ పీఆర్ కళాశాల వి.దుర్గారాజు, పెనుగొండ ఎస్‌వీకేపీకి చెందిన ఆర్‌ఎల్‌వీ సాయిరామ్, రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలకుచెందిన నాయుడు, మామిడాడ డీఎల్ఆర్‌కు చెందిన వి.శ్రీనివాసులతో కూడిన 16 మంది క్రీడాకారులను యూనివర్సిటీ జట్టుగా ప్రకటించారు.



ఎంపికైన జట్టు సభ్యులతో అధ్యాపకులు

ఆంధ్రభూమి 28/12/15

# ముగిసిన హ్యాండ్‌బాల్ టోర్నమెంటు



తలపడుతున్న క్రీడాకారులు, ఎంపికైన క్రీడాకారులతో ప్రముఖులు

రామచంద్రపురం, డిసెంబర్ 28: ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల హ్యాండ్‌బాల్ టోర్నమెంట్ రెండు రోజులుగా రామచంద్రపురంలోని శ్రీ వుండవిల్లి సత్యనారాయణమూర్తి డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో జరిగింది. సోమవారం సాయంత్రం ముగింపోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వివిఎస్ఎం కళాశాల పాలకవర్గ కార్యదర్శి మెర్ల వీరవెంకట సుబ్బారావు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. క్రీడాకారులకు వివిఎస్ఎం కళాశాల రెండురోజులపాటు ఆతిథ్యం కల్పించేందుకు అనుమతినిచ్చిన యూనివర్సిటీకి కృతజ్ఞతలు తెలిపారు. నాకౌట్ కమ్ లీగ్ తరహాలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో ప్రథమ స్థానాన్ని ఐడిఎల్ కళాశాల, ద్వితీయ స్థానాన్ని స్థానిక వివిఎస్ఎం కళాశాల, తృతీయస్థానాన్ని రాజమండ్రికి చెందిన ఎస్‌కెవిటి కళాశాల, మామిడాడ డిఆర్‌కెరెడ్డి కళాశాల నాల్గవ స్థానాన్ని సాధించాయి. ఎంపిక కమిటీ సభ్యులు కె అమ్మన్న చౌదరి, బిబాపిరెడ్డి, ఎస్ విజిఎస్ వర్మ, పిడిలు షేక్‌లహరున్నీసాబేగం, చంద్రశేఖర్, కృపావతి, మనోహర్, రఘురామ్‌లు, రిఫరీలుగా వ్యవహరించిన ఓలేటి సీతాపతిరావు, ఎస్‌ఆర్‌కెవి స్వామి, రవికుమార్, దిలీప్‌కుమార్, సుధాకర్, శివకృష్ణల సహకారంతో ఘనంగా రెండురోజుల టోర్నమెంట్ ముగిసింది.

**యూనివర్శిటీ హ్యాండ్‌బాల్ టీమ్ సభ్యులు వీరే**

కాకినాడ ఐడిఎల్ కళాశాలకు చెందిన పిప్రసాద్, జివిఎల్ శ్రీనివాస్, కె రాజేష్, జివిఎన్ మణికంత, ఆర్ రాజు, ఎం శ్రీనివాసకుమార్, రామచంద్రపురం వివిఎస్ఎం కళాశాలకు చెందిన ఆర్‌వి కుమార్, కెవివి దుర్గాప్రసాద్, ఎస్ నరేష్, ఎస్ గణేష్, రాజమండ్రి ఎస్‌కెవిటి కళాశాలకు చెందిన జి మహేష్, వై సతీష్, కాకినాడ పిఆర్ గవర్నమెంట్ కళాశాలకు చెందిన వి దుర్గరాజు, పెనుగొండ ఎస్‌వికెపి కళాశాలకు చెందిన ఆర్ ఎల్‌వి సాయిరామ్, రాజమండ్రి ఆర్ట్సు కళాశాలకు చెందిన కె నాయుడు, మామిడాడ ద్వారంపూడి లక్ష్మణరెడ్డి కళాశాలకు చెందిన వి శ్రీనివాస్ ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయ హ్యాండ్‌బాల్ జట్టుకు ఎంపికయ్యారు.